క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్సకు ముందుకు రావాలి

● వైద్య సిబ్బంది

2కే రన్ ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

బొడ్రాయిబజార్, మార్చి 24 : క్షయ వ్యాధిగ్రస్తులు భయం వీడి చికిత్సకు ముందుకు వస్తే ఆరు నెలల్లో వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని వెన్నెల ఆస్పత్రి డాక్టర్ మామిడి నరేశ్, ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రమేశ్‌చంద్ర అన్నారు. క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సద్దుల చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై 2కే రన్ నిర్వహించి మాట్లాడారు. క్షయ వ్యాధిపై భయం వీడి పరీక్షలకు ముందుకు రావాలని, క్షయ వ్యాధికి మందులు వచ్చాయని ఎలాంటి భయం అవసరం లేదని ఆరు నెలల్లో పూర్తిగా వ్యాధి నయం అవుతుందన్నారు. క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని ఉచిత వైద్యంతో పాటు పోషకాహారానికి రూ.500 చెల్లిస్తున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్, వెన్నల ఆస్పత్రి డైరెక్టర్ దయాకర్, నాగరాజు, రవి, శివ, నజీర్, శ్రీకాంత్, చైతన్య, సాయి పాల్గొన్నారు.

26న బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతి

మాట్లాడుతున్న సీపీఐ పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్, మార్చి 24 : స్వతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం ఆశయాలను సాధించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న ధర్మభిక్షం 13వ దర్ధంతిని సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కార్మికులు, కర్షకులు, పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దోరెపల్లి శంకర్, చామల అశోక్‌కుమార్, ప్రభాకర్, దీకొండ శ్రీనివాస్, తోట నర్సయ్య, బూర సైదులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ

గొడుగులు పంపిణీ చేస్తున్న లయన్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, మార్చి 24: నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాన్‌పహాడ్ రోడ్డులో ఓ దుకాణం ఎదుట ఎండలో టైలరింగ్ నిర్వహిస్తున్న షేక్ బషీర్‌కు గొడుగు అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నేరేడుచర్ల, గరిడేపల్లి మండల కేంద్రాల్లోని వీధుల్లో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న పలువురికి రూ.20 వేలు వెచ్చించి గొడుగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, జిల్లకర రామస్వామి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు, సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్‌రావు, వల్లూరు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత ఫెర్టిలిటీ వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఫాదర్ మార్టిన్ పసల

మఠంపల్లి, మార్చి 24 : మఠంపల్లి శుభవార్త దేవాలయ ప్రాంగణంలో శుభోదయ యూత్ ఆధ్వర్యంలో సంయుక్త ఫెర్టిలిటీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఆదివారం ఫాదర్ మార్టిన్ పసల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీల సంతాన సాఫల్యతకు సంబంధించిన ఉచిత సేవలను క్యాంప్‌లో అందించినట్లు తెలిపారు. మెడికల్ క్యాంప్‌లో పలువురు మహిళలకు వైద్య పరీక్షలు చేసి మందులను, తగు సూచనలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శుభోదయ యూత్ అధ్యక్షుడు, మహిళలు పాల్గొన్నారు.

సూర్యాపేట వాసి అలీమొద్దీన్‌కు గౌరవ డాక్టరేట్

బొడ్రాయిబజార్, మార్చి 24 : సూర్యాపేట పట్టణానికి చెందిన ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు షేక్ అలీమొద్దీన్ ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 20 ఏండ్లుగా ఆయన చేసిన సామాజిక కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా ఆయనకు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

PLOT FOR SALE
★హైదరాబాద్ @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Ph: 9666607146.
NT-2326

PLOT FOR SALE
★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ సర్లగొండ.
సర్లగొండ : 9182777626 | సర్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తుంగతుర్తి : 9182777634

గ్రామాల్లో ఉపాధి జోరు

● వలస నివారణకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం
● నిరుపేద కుటుంబాలకు భరోసా
● పల్లెల్లో ఊపందుకున్న పనులు
● జిల్లాలో 2,88,374 మంది కూలీలు పనుల్లో

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నెలో సాగు కాల్వలో పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

నేరేడుచర్ల, మార్చి 24 : గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించి, వారికి ఆర్థికంగా భరోసా కల్పించడమే లక్ష్యంగా ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివరణకు ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరునేద కుటుంబాలకు వరంలా మారింది. కూలీలకు 5 కిలోమీటర్ల లోపు పరిధిలో ఉపాధి కల్పించడమే ఎన్ఆర్ఈజీఎస్ లక్ష్యం. నిత్యం రెక్కాడితేనే గానీ డొక్క నిండని పేదలకు ఈ పథకం ఎంతో మేలు చేస్తున్నది. పొదుపు, ఇతర అవసరాలకు కూలీల కష్టం ఉపయోగపడుతున్నది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. జిల్లాలోని 23 మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులు గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జాబ్ కార్డు ఉన్న కూలీలకు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు నిత్యం పనులు కల్పిస్తారు. పనులను పర్యవేక్షిస్తారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో పల్లెల్లో వ్యవసాయ పనులు అంతగా లేవు. దాంతో ఉపాధి హామీ పథకం పనుల వైపు చూస్తున్నారు. వచ్చిన ఉపాధి కూలికి పనులు చూపించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

2,88,374 మంది కూలీలు :

జిల్లాలోని మొత్తం 23 మండలాల్లో 2,61,125 జాబ్ కార్డులు ఉండగా 5,69,455 మంది కూలీలు ఉన్నారు. వాటిలో 1,54,902 జాబ్ కార్డులు యాక్టివ్‌గా ఉండగా 2,88,374 మంది కూలీలు నిత్యం పని చేస్తున్నారు. ఈ నెల 22 వరకు 54,69,611 పని దినాలు పూర్తి చేశారు. గ్రామాల్లో కూలీలు ఫామ్ పౌండ్, కందకాలు, సాగు కాల్వలు శుభ్రం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఇంకా కూలీలు పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రతి కూలికి పని కల్పిస్తాం

మా మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 100 రోజుల పని కల్పిస్తాం. ఉపాధి పనికి వచ్చే కూలీలు తమ పేర్లు, గ్రూప్ పేర్లను గ్రామ కార్యదర్శుల వద్ద నమోదు చేసుకోవాలి. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి. అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. ఉపాధి హామీ పనులు ముమ్మరం కావడంతో కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. పనులు చేసేటప్పుడు ఎండ దెబ్బ తగులకుండా కూలీలు జాగ్రత్తలు పాటించాలి. ఉపాధి పనులు చేసే ప్రదేశంలో తాగునీటి సౌకర్యం కల్పిస్తాం.

– సోమసుందర్‌రెడ్డి, ఎంపీడీఓ, నేరేడుచర్ల

రామగిరిలో ఎడారి గుడ్లగూబ

మనిషి ఆకారంలో ఉన్న గుడ్లగూబ

నేరేడుచర్ల, మార్చి 24 : ఏడారి ప్రాంతంలో మాత్రమే నివసించే ఓ గుడ్లగూబ ఆదివారం మండలంలోని రామగిరిలో కనువిందు చేసింది. మనిషి మొఖం పోలిన వింత గుడ్లగూబ అనారోగ్యానికి గురై ఎగురలేని పరిస్థితిలో కిందనే నడుస్తున్నదని ధాన్యపు గింజలు వేస్తే తింటున్నదని స్థానికులు తెలిపారు. ఈ విషయమై ఫారెస్ట్ అధికారులకు గుడ్లగూబ ఫొటో పంపించి వివరాలు అడుగగా దాన్ని బర్ను గుడ్లగూబ అంటారని, ఇది ఏడారి ప్రాంతాలు, ఆసియా, ఇండోనేషియాలోని కొన్ని ద్వీపాల్లో మాత్రమే కనిపిస్తుందని తెలిపారు. కొన్ని వేల కిలోమీటర్లు ప్రయాణించి అలిసిపోయి ఉంటుందని అందుకే ఎగురలేని పరిస్థితిలో ఉండవచ్చని వివరించారు.

హరితహారం చెట్లు బుగ్గి

కాపుగల్లు రోడ్డు వెంట కాలిన హరితహారం చెట్లు

కోదాడ రూరల్, మార్చి 24 : రైతులు పంట వ్యర్థాలను తొలగించేందుకు వాటికి నిప్పు పెట్టి కాల్చుతున్నారు. ఈ క్రమంలో మంటలను సక్రమంగా ఆర్పివేయక పోవడంతో మంటలు కాస్తా రోడ్డు వెంట హరితహారం చెట్లకు అంటుకుని బుగ్గి అవుతున్నాయి. మండల పరిధి కాపుగల్లు గ్రామ శివారులోని వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో రోడ్డు వెంట హరితహారం చెట్లు కాలి బుగ్గి అయ్యాయి. ఇప్పుటికైన అధికారులు చొరవ చూపి పంట వ్యర్థాలకు రైతులు నిప్పు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త చెరుకూరి కిరణ్ కోరారు.

కుల గణన తర్వాతే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

● బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు భవానిశంకర్

నూతనకల్, మార్చి 24 : రాష్ట్రంలో జనాభా లెక్కల్లో కుల గణన తర్వాతే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు బ్రాహ్మండ్లపల్లి భవానిశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కుల గణన చేపడుతామని చెప్పిన మాటకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలన్నారు. కుల గణన చేపట్టి అన్ని కులాలకు న్యాయం జరిగేలా రాజకీయంగా అవకాశం కల్పించాలన్నారు.

సమావేశంలో సంఘం నాయకులు బోల్క కోమరయ్య, బ్రాహ్మండ్లపల్లి మధు, ఉప్పుల లింగరాజు, చామకూరి రమేశ్, బోర గురులింగం, బోల్క మల్లయ్య, బోల్క నవీన్, సైదులు, నాగయ్య పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం

చివ్వెంల : ఖాసింపేటలో మట్టల ఆదివారం పండుగ సందర్భంగా ఊరేంగింపులో పాల్గొన్న బిషప్ దుర్గం ప్రభాకర్

నాగారం : వర్ధమానుకోటలో మట్టల ఆదివారం కార్యక్రమంలో పాల్గొన్న సంఘం సభ్యులు

చివ్వెంల, మార్చి 24 : మున్సిపాలిటీ పరిధిలోని ఖాసింపేటలో గల బెతస్థ మిని స్ట్రీస్ ప్రార్థనా మందిరంలో బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మంది భక్తులతో భారీగా ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో బెతస్థ మిని స్ట్రీస్ డైరెక్టర్ దుర్గం కరుణశ్రీ, పాస్టర్ కొమ్ము హోసన్నా, వల్లపట్ల దయానంద్, ఆదిమల్ల బాబు, రవి, మల్లయ్య, యేసుపాదం, సుధాకర్, కిరణ్, అబ్రహం, పేతురు, జానయ్య, ఉపేందర్, రాజు, దావీదు, వెంకన్న పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట, ఈటూరు, పేరబోయినగూడెం, పస్తాల, ఫణిగిరి గ్రామాల్లో మట్టల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఫణిగిరి గ్రామంలో బిషప్ ప్రభుదాస్ మెమోరియల్ చర్చి సంఘం సభ్యులు, ఈటూరు సంఘ కాపరి జి.రత్నాకర్, వర్ధమానుకోట పాస్టర్ అశోక్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామాల్లోని ఉన్నత పాఠశాల నుంచి మట్టలు పట్టుకుని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జక్కుల రాజు, ఉయ్యాల సుదర్శన్, దొడ్డి ప్రేమయ్య, భిక్షం, లాజర్, మాణిక్యం, మహేశ్ పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

● సీపీఐ నాయకులు

గరిడేపల్లి, మార్చి 24 : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీకి కట్టుబడి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమకు ఉన్న బోర్లు, బావులపై ఆధారపడి వరిని సాగు చేశారన్నారు. కానీ వాటిలో నీరు అడుగంటడంతో వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయినట్లు తెలిపారు. కావున ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకుని ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే రూ.రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి రైతులకు అండగా నిలువాలని కోరారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

మేళ్లచెర్వు, మార్చి 24 : మండల కేంద్రంలో ఈ నెల 19న జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ పరమేశ్ ఆదివారం తెలిపారు. చింతలపాలెం మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన షేక్ షంషీర్ అనే వ్యక్తి స్థానిక శివాలయం ఎదుట గత మంగళవారం కూర్చున్నాడు. మండల కేంద్రానికి చెందిన గోపి శెట్టి శంకర్ అనే అతను భూ తగాదాలు, తన భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానంతో షంషీర్‌ను చంపాలనే ఉద్దేశ్యంతో గొడ్డలితో దాడి చేసి షంషీర్‌ను గాయపరిచాడు. కేసు నమోదు చేసిన పోలీసులు శంకర్‌ను ఆదివారం అరెస్ట్ చేశారు.

ఉపాధి కూలీలకు వేసవి భత్యం చెల్లించాలి

హుజూర్‌నగర్, మార్చి 24 : ఉపాధి హామీ కూలీలకు వేసవి భత్యం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ల ధనుంజయ్‌నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి కూలీలను ప్రోత్సహించేందుకు తీసుకొచ్చిన ప్రత్యేక వేసవిభత్యానికి ఈ సంవత్సరం అదనపు బడ్జెట్ కేటాయించలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వేసవి భత్యం కూలీలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

● ఎస్ఐ సైదులు

నూతనకల్, మార్చి 24 : ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ సైదులు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో దిర్శనపల్లి క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.50 వేలకు మించి నగదు తరలిస్తే ఆధారాలు చూపించాలని లేనట్లయితే నగదును సీజ్ చేస్తామని తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

● సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సైదులు

మోతె, మార్చి 24 : గ్రామీణ ప్రాంతంలో తాగునీటి ఎద్దడికి నివారణ చర్యలు చేపట్టడంలో అధికారులు ఘోరంగా విఫల్యంమయ్యారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. వేసవిలో మంచినీటి సమస్య రోజు రోజుకు పెరిగిపోతున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు సక్రమంగా విధులకు హాజరు కాకపోవడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడుతున్నందన్నారు. గ్రామాల్లో అద్దె బోర్లు తీసుకుని మంచినీటి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు.

మఠంపల్లి : భక్తులకు అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు

లక్ష్మీతిరుపతమ్మ-గోపయ్య స్వామి కల్యాణోత్సవం

మేళ్లచెర్వు, మార్చి 24 : మండల కేంద్రంతో పాటు వేపలమాధవరం గ్రామంలో కొలువై ఉన్న లక్ష్మీతిరుపతమ్మ-గోపయ్యస్వామి కల్యాణోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అభిషేకాలు, కుంకుమార్చనలు, అష్టోత్తర శతనామావళి తదితర పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెంలో గల గోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ మహోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలతో అలకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బేత అంకిరెడ్డి, సోమిరెడ్డి గోవింద రెడ్డి, ఎల్లారెడ్డి, కృష్ణారెడ్డి, గుడి చైర్మన్ సిలువేరు నాగేశ్వర్‌రావు, సైదులు, తమర వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలో లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కల్యాణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2002-03 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణం

స్వామివారి కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు

హుజూర్‌నగర్, మార్చి 24 : పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్ర స్వామి ఆలయంలో పాల్గుణ మాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం స్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. ఉభయ దేవేరులైన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారిని మండపంలో వేంచేసి కల్యాణ తంతును వేదోక్తంగా అర్చకులు నిర్వహించారు. సీతాలక్ష్మణ సమేత రామచంద్ర స్వామిని, గోదా దేవిని, వేణుగోపాల స్వామి వారిని ఒకే వేదికపై అధిష్టింపజేసి కంకణ ధారణ చేసి అమ్మవారి శిరస్సున గూడ జీలకర్రను, మాంగల్య సూత్ర పూజ జరిపి మెడలో అలంకరింపజేశారు. కార్యక్రమంలో అర్చకులు నరగిరి నాథుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, మురళిచార్యులు, దామోదరాచార్యులు పాల్గొన్నారు.

తొగర్రాయి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న చైర్మన్, ధర్మకర్తలు

కోదాడ రూరల్, మార్చి 24 : మండల పరిధి తొగర్రాయి గ్రామంలోని సంతాన వేణుగోపాలస్వామి వారి కల్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారికి విశ్వక్సేన, పుణ్యాహవాచన పూజ అనంతరం 9 కలశాలలో వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాస్‌రావు, జ్యోతి దంపతులు స్వామివారికి నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వర్‌రావు, సంధ్య దంపతులు, నందుల శాస్త్రి, హనుమంతరావు, శ్రీధర్, లక్ష్మీనరసింహారావు, ఏడుకొండలు, సింగరయ్య, ఉపేందర్, వేద పండితుడు రామకృష్ణ ఆచార్య, అర్చకులు విష్ణువర్ధన్, రాకేశ్‌శర్మ, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సూర్య దేవాలయంలో మహా సౌర హోమం

సూర్య దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి, మార్చి 24 : మండలంలోని తిమ్మాపురంలో గల అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయ సమేత సూర్యనారాయణస్వామికి అలంకరణ చేశారు. మధ్యాహ్నం యజ్ఞశాలలో మహా సౌర హోమం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై క్షేత్ర ఆవరణలో రామకోటి స్థూపాలను దర్శించుకున్నారు. నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి, భక్తులు పాల్గొన్నారు.

గోపాలపురంలో భగవద్గీత ప్రచారం

గోపాలపురంలో భగవద్గీత ప్రచారాన్ని నిర్వహిస్తున్న ప్రబోధ సమితి సభ్యులు

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 24 : మండలంలోని గోపాలపురంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవా సమితి కోదాడ ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోధ సమితి అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల వివరం తెలుసుకుంటే దైవ రంగును జ్ఞాన వర్ణంను పూసుకున్నట్లేనని, హోళీ పండుగను జరుపుకున్నట్లేనని అన్నారు. కార్యక్రమంలో వంగాల మహేశ్, అరుణ, నరసింహారావు, సిరి, శైలజ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

మోతె, మార్చి 24 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను పూలమాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.